క్లుప్తంగా

నూతన ఎంపీడీవోగా విజయ రంగారావు



రాజవొమ్మంగి: నూతన ఎంపీడీవోగా ఎం. విజయ రంగారావు నియమితులయ్యారు. అడ్డతీగల నుంచి ఇక్కడకు బదిలీ అయిన ఆయన మంగళవారం విధుల్లో చేరారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎంపీడీవోగా ఉన్న లోకుల యాదగిరీశ్వ్రావు వై. రామవరం బదిలీ కానున్నారు.

నిబంధనలు అతిక్రమించి నడిపితే చర్యలు

• డ్రైవర్లకు పాడేరు సీఐ సుధాకర్ హెచ్చరిక



డ్రైవర్లతో మాట్లాడుతున్న సీఐ సుధాకర్, ఎస్సై సతీష్

హుకుంపేట: వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, రికార్డులు లేకుండా రోడ్ల మీద కనిపిస్తే చర్యలు తీసుకుంటామని పాడేరు సీఐ సుధాకర్ హెచ్చరించారు. మంగళవారం హుకుంపేటలో ఆటో, జీపు డ్రైవర్లతో ఆయన సమావేశమై మాట్లాడారు. ఆటోలో 8 మంది, జీపులో 10 మంది చొప్పున ప్రయాణికులను ఎక్కించుకోవాలని సూచించారు. నిబంధనలను అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై సతీష్ పాల్గొన్నారు.

నక్కల జాతికి ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వొద్దు

ఆదివాసీ జేఏసీ

కొయ్యూరు: నక్కల జాతికి గిరిజన ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం అన్యాయమని ఆదివాసీ జేఏసీ నాయకులు పాడి లోవరాజు, శ్యామల వరలక్ష్మి, బూరుగు వెంకట్రావు, శ్రీరాములు, జే బాబురావు, సాసం దేవదానం, కే చిన్నారావు తెలిపారు. మంగళవారం విలేకరులతో వారు మాట్లాడుతూ విజయవాడ పట్టణంలో నివసించే నక్కల జాతికి ఎస్టీ సర్టిఫికెట్లు సరికాదన్నారు. దీనిని వెంటనే విరమించుకోవాలని కోరారు.


చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు



లూథరన్ ప్యారీస్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

వై.రామవరం: క్రిస్మస్‌ను పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాల చర్చిల్లో సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారు వరకు క్రిస్టియన్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వై.రామవరం బస్టాండు ఆవరణలోని లూథరన్ ప్యారీస్ చర్చిలో చర్చి వ్యవస్థాపకుడు దివంగత మూపుల బాలబ్బాయి కుమారుడు సురేష్, సంఘ పెద్ద నక్కా నహూం పర్యవేక్షణలో పాస్టర్ పిట్ట గాబ్రియేల్, రింగురోడ్డులోని లేమన్స్ ఇవాంజెలికల్ ఫెలోషిప్(ఎల్ఈఎఫ్) చర్చిలో వ్యవస్థాపకుడు బొంకు జార్జి కుటుంబరావు, చవిటిదిబ్బలు, గ్రామ చర్చిలో సీఆర్ గొర్లె చిన్నబ్బులు ఆధ్వర్యంలో పాస్టర్ గాబ్రియేల్, బంటు షీలా గీతాంజలి, వెదురునగరం చర్చిలో పాస్టర్ విక్టర్‌బాబుల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం వరకు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నృత్య, గేయ నాటికలు ప్రదర్శించారు.

ఘనంగా పౌర్ణమి పూజలు



పాకలపాడు గురుదేవులను దర్శించుకుంటున్న భక్తులు

నర్సీపట్నం: మున్సిపాలిటీ పరిధి బలిఘట్టం పవిత్ర ఉత్తరవాహిని నదీ తీరాన ఉన్న శ్రీ పాకలపాడు గురుదేవుల ఆశ్రమంలో మంగళవారం మార్గశిర పౌర్ణమి పూజలు ఘనంగా జరిగాయి. పౌర్ణమి పూజల్లో పాల్గొని, నవగ్రహ సహిత పంచాయతన పూజ, హోమం నిర్వహించటం ద్వారా దోష నివారణ తొలగి, అనుకున్న కార్యాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం. దీంతో పౌర్ణమి పూజలకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. పూజల అనంతరం భక్తులు గురుదేవులను దర్శించుకున్నారు.



ఎటపాకలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ



చింతపల్లి రూరల్: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ బాలయ్య



అరకులోయ టౌన్: ప్రతిజ్ఞ చేస్తున్న క్రీడాకారులు



కొయ్యూరు: పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



జి.మాడుగుల: సొలభంలో క్రీడలను ప్రారంభిస్తున్న సర్పంచ్ హనుమంతరావు

ఆరంభం.. అదిరింది!

ఆరంభం.. అదిరింది. ఆడుదాం ఆంధ్రా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. గ్రామీణ క్రీడాకారుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల వైపు ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఈ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు.

- కోలాహలంగా ఆడుదాం.. ఆంధ్రా పోటీలు
- ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు
- క్రీడా సామగ్రి పంపిణీ



అరకులోయ టౌన్: పోటీలు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ రోషిణి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి వినయ్, తదితరులు

అరకులోయ టౌన్: స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను జెడ్పీటీసీ శెట్టి రోషిణి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ రోషిణి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వమూ ఇటువంటి పోటీలు నిర్వహించలేదన్నారు. చెట్టి వినయ్ మాట్లాడుతూ గిరిజన క్రీడాకారులు మట్టిలో మాణిక్యాలు అన్నారు. అటువంటి వారి ప్రతిభ వెలికితీసేందుకు ఈ పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. ఎంపీపీ రంజపల్లి ఉషారాణి, ఎంపీటీసీ దురియా ఆనందరావు, పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి శెట్టి అప్పాలు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్, ఏటీడబ్ల్యూవో మల్లికార్జునరావు, ఈవో రాజశేఖర్, ఎంఈవో భారతి రత్నం, ఎంపీటీసీలు ఎల్బీ భీమరాజు, శత్రుజ్ఞ, పార్టీ మండలాధ్యక్షుడు లొక్కోలో లక్ష్మణ్‌కుమార్, వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, ఏఎంసీ చైర్మన్ రాజ రమేష్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఎల్బీ కిరణ్ కుమార్, సర్పంచ్ రమేష్, అశ్విని, కల్చరల్ విభాగం జిల్లా అధ్యక్షుడు గంపరాజు దిలీ కుమార్, పీడీలు, పీఈటీలు బాలి, అర్జున్, సద్దు, కొండబాబు, ప్రసాద్, గంగమ్మ, ఈశ్వరి పాల్గొన్నారు.



గంగవరంలో జాతీయ పతాకానికి గౌరవ వందనం చేస్తున్న సర్పంచ్ అక్కమ్మ, ఎంపీపీ



గంగవరంలో క్రీడాకారులకు సామగ్రి పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు



రాజవొమ్మంగి: బ్యాటింగ్ చేస్తున్న ఎంపీపీ వెంకటలక్ష్మి



దుంబ్రిగుడ: పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు జానకి, ఎంపీపీ ఈశ్వరి

గంగవరం : క్రీడా నైపుణ్యం కలిగిన గ్రామీణ క్రీడాకారులను గుర్తించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమ లక్ష్యమని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీ రత్నం, వైస్ ఎంపీపీ గంగాదేవి అన్నారు. మంగళవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సర్పంచ్ కలుముల అక్కమ్మతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఆడుదాం ఆంధ్రా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ కార్యదర్శి కృష్ణస్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఎంపీపీ బౌలింగ్ చేయగా జెడ్పీటీసీ బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలు ప్రారంభించారు. గంగవరం ఉప సర్పంచ్ పరదా వెంకటేశ్వరరావు, ఆముదాలబంద మాజీ సర్పంచ్ కే వెంకటేశ్వర్లుదొర, గంగవరం సచివాలయ కన్వీనర్ ఎం.కృష్ణ, పార్టీ అరకు పార్లమెంట్ జిల్లా కార్యదర్శి దిండి నాగ మహేష్, ఎంఈవో–2 టి.మల్లేశ్వరరావు, మండల పరిషత్ పర్యవేక్షకులు సిద్దేశ్వరరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే కృష్ణ, వార్డు మెంబర్లు సిహెచ్.రమేష్, కే బాపనమ్మ, పీడీ నాగమణి, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు క్రీడాకారులు పాల్గొన్నారు. మండలంలోని పది గ్రామ సచివాలయాల్లో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

వై.రామవరం: మండలంలోని యార్లగడ్డ, వై.రామవరం గ్రామ సచివాలయాల వద్ద మంగళవారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శులు మధుసూదనరాజు, భార్గవచరణ్‌ల అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి, సర్పంచ్ పల్లాల బాలురెడ్డి, ఈవోపీఆర్డీ డి. శివకుమార్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆటల పోటీలను ప్రారంభించారు. పార్టీ జిల్లా నాయకుడు గుడ్ల త్రిమూర్తులు, సచివాలయాల కన్వీనర్ కరణం కనకరాజు, మండల నాయకులు ఎం. నారాయణరావు, పల్లాల తమ్మిరెడ్డి, బత్తుల యోగేంద్రం, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతపల్లి రూరల్: యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య తెలిపారు. చింతపల్లిలో మంగళవారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతను క్రీడల్లోనూ ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎంఈవోలు ప్రసాద్, నాయుడు, ఈవోపీఆర్డీ శ్రీనివాస్, సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీటీసీలు ధారలక్ష్మి, జయలక్ష్మి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలో 23 పంచాయతీల్లో మంగళవారం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు అధికారులు నిర్వహించారు. ముంచంగిపుట్టులో ఎంపీపీ సీతమ్మ ఆటల పోటీలను ప్రారంభించారు. అన్ని సచివాలయాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు క్రీడాకారులకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఎంతో ఉత్సాహంగా క్రీడాకారులు పాల్గొని ప్రతిభను కనబర్చారు. కార్యక్రమంలో ఎంపీడీపీవో కిరణ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగబంధు, వైస్ ఎంపీపీలు సత్యనారాయణ భాగ్యవతి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఎటపాక: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం మండలంలో మంగళవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. స్థానిక డాక్టర్ పాల్‌రాజ్ ఇంజినీరింగ్ కాలేజీ మైదానంలో జెడ్పీటీసీ ఉబ్బా సుస్మిత, ఎంపీపీ కాక కామేశ్వరి, సర్పంచ్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. గుండాలలో ఎంపీటీసీ వెంకట్రామిరెడ్డి, సర్పంచ్ గుండి సీతాలక్ష్మి ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో ప్రేమ్‌సాగర్, పంచాయతీ కార్యదర్శులు గ్రౌండ్ పరిస్థితులను పరిశీలించారు. కార్యక్రమాల్లో సచివాలయ కన్వీనర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: ఆటలతోనే ఆరోగ్యం, ఆనందం కలుగుతాయని ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అన్నారు. ఆమె మంగళవారం స్థానిక అల్లూరి సీతారామరాజు జెడ్పీ క్రీడా ప్రాంగణంలో ఆడుదాం–ఆంధ్రా క్రీడలను జాతీయ జెండాను ఆవిష్కరించి లాంఛనంగా ప్రారంభించారు. క్రీడా కిట్లను క్రీడాకారులకు పంపిణీ చేశారు. పాత, కొత్త ఎంపీడీవోలు యాదగిరీశ్వర్రావు, విజయ రంగారావుల నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, నాయకులు దాట్ల వెంకటేష్‌రాజు, నాగులాపల్లి కుశరాజు, చీడిపల్లి శాంతకుమారి, కనిగిరి వీరబాబు, దుర్గప్రసాద్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: ఆడుదాం ఆంధ్రా ద్వారా క్రీడాకారులు ప్రతిభను చూపాలని ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ వారా నూకరాజు కోరారు. మంగళవారం వారు ఆడుదాం ఆంధ్రా పోటీలను కొండగోకిరి సచివాలయం పరిధిలో ప్రారంభించారు. మన్యంలో ఆణిముత్యాలు లాంటి క్రీడాకారులు ఉన్నారన్నారు. బకులూరులో పార్టీ మండలాధ్యక్షుడు జల్లి బాబులు క్రీడలను ప్రారంభించారు. మండల వ్యాప్తంగా 23 సచివాలయాలలో పోటీలను నిర్వహించారు. తొలిరోజు వాలీబాల్ పోటీలను ఎక్కువగా నిర్వహించారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగటి ముసిలినాయుడు, సర్పంచ్ శ్రీను పాల్గొన్నారు

రంపచోడవరం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, సర్పంచ్ మంగా బొజ్జయ్య ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీల్లో సత్తా చూపే క్రీడాకారులు రాష్ట్ర స్థాయి వరకు వెళ్లే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, ఎంపీడీవో హరికృష్ణ, అన్నవరం దేవస్థానం డైరెక్టర్ కారుకోడి పూజ, వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కాపారపు రూతూ పాల్గొన్నారు.

దేవీపట్నం: ఆడుదాం ఆంధ్రా సచివాలయ పరిధిలో క్రీడా పోటీలు మంగళవారం ఎంపీపీ కంజం మురళీ ప్రారంభించారు. ఇందుకూరుపేట, పరగసానిపాడు కాలనీ, మంటూరు కాలనీ, పాముగండిలోని క్రీడా మైదానంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, షటిల్ పోటీలకు క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వీరికి జనవరి 5 వరకు పోటీలు నిర్వహించనున్నారు. తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో రత్నకుమారి, ఎంఈఓ బాలుదొర, కందుల బాబ్జి, కట్టా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మోతుగూడెం: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మోతుగూడెం సచివాలయ పరిధిలో గ్రామ కార్యదర్శి రవినాయక్ ఆధ్వర్యంలో మంగళవారం షటిల్ క్రీడను సర్పంచ్ ఆకేటి సీత ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మీనా సుజాత, వార్డు మెంబర్లు కోడా పార్వతి, మల్లూరి రమాదేవి, రాంబాబు, పార్టీ మహిళా కన్వీనర్ పార్వతీ పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో ఆడుకుందాం ఆంధ్రా కార్యక్రమం మంగళవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. పాలమామిడి సచివాలయం పరిధిలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎస్ రామకృష్ణ, సొలభం సచివాలయం పరిధిలో సర్పంచ్ ఐసరం హనుమంతరావు, లువ్వాసింగి సచివాలయం పరిధిలో ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర, బొయితిలిలో సర్పంచ్ మాలన్న, గెమ్మెలిలో సర్పంచ్ సీదరి కొండబాబు, వంతాలలో జేసీఎస్ కన్వీనర్ ఎల్ కళ్యాణం, కె. కోడాపల్లిలో సర్పంచ్ చిలకమ్మ, వైఎస్సార్ యూత్ జిల్లా కార్యదర్శి వెంకటరమణ ప్రారంభించారు.

కూనవరం: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మంగళవారం కూనవరం, చూచిరేవుల గూడెం, రేగులపాడు సచివాలయాలలో క్రీడలు ప్రారంభమయ్యాయి. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్ మాట్లాడుతూ యువతలో దాగిన ప్రతిభను వెలికితీసి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు ప్రోత్సహించడమే లక్ష్యంగా ఆడుదాం ఆధ్రా క్రీడలకు శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం క్రీడాకారులకు క్రీడా కిట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మేరుకులం రాష్ట్ర డైరెక్టర్ దీకొండ గంగాధర్, ఎంపీటీసీ కొమ్మాని అనంతలక్ష్మి, పునుగుపాటి భరతమూర్తి, ఎలిపి రమేష్, సర్పంచ్ హేమంత్, చూచిరేవుల గూడెంలో సర్పంచ్ తెల్లం నిరోషా, ఎన్ సత్యనారాయణ, రేగులపాడులో జీవరత్నం పాల్గొన్నారు.

మారేడుమిల్లి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆడుదాం ఆంధ్రా పోటీలను ఎంపీపీ సార్ల లలిత కమారి, జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీ బాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఖోఖో, కబడ్డీ, షటిల్, క్రికెట్, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీ వీరా కిశోర్, ఎన్ఆర్‌జీఎస్ ఏపీవో రెడ్డి బాబు, వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

అనంతగిరి: మండలంలోని కొత్తవలస బాలురు పాఠశాలలోని మంగళవారం ఆడుదాం ఆంధ్రా పోటీలను ఎంపీపీ శెట్టి నీలవేణి ప్రారంభించారు. గుమ్మకోటలోని ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి, పెదబిడ్డలోని పార్టీ మండలాధ్యక్షుడు రేగబోయిన స్వామి ప్రారంభించారు. కార్యక్రమంలోని జెడ్పీటీసీ గంగరాజు, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధరస్వామి, జేపీసీ జిల్లా కోఆర్డినేటర్ గంగులు, ప్రధాన కార్యదర్శి శెట్టి లక్ష్మణ్‌రావు, కో ఆప్షన్ సభ్యుడు మదీనా, సర్పంచ్ అప్పారావు, ఎంపీడీవో శ్రీహర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌పురం: క్రీడలతో జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని ఎంపీడీవో ఆర్.ఫణీంద్రరెడ్డి అన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా రేఖపల్లి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో క్రీడా పోటీలను సర్పంచ్ పూనెం సరోజినీ, ఎంపీటీసీ బందం విజయలక్ష్మిలతో కలిసి ఆయన రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల ఉజ్వల భవిత కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇంతటి మహా క్రీడా యజ్ఞాన్ని తలపెట్టారన్నారు. వడ్డిగూడెం, రాజుపేట, తదితర సచివాలయాల్లో కూడా క్రీడా పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శివప్రసాద్, స్వరూప్‌రెడ్డి, రాజుపేట సర్పంచ్ వడ్డానపు శారద, వడ్డిగూడెం ఉప సర్పంచ్ కోట్ల శ్రీనివాస్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బొడ్డు సత్యనారాయణ, ఏఎస్‌డీఎస్ సంస్థ డైరెక్టర్ ఉండవల్లి గాంధీబాబు, నాయకులు మామిడి రాజు, బందం రాజు, మోడెం నరేష్, రెడ్డిమళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: క్రీడా రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని జెడ్పీటీసీ సభ్యురాలు జానకి, ఎంపీపీ ఈశ్వరి తెలిపారు. మంగళవారం స్థానిక పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభించారు. పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశ్వరరావు, మండల కన్వీనర్ గణపతి, ఉపాధ్యక్షుడు శెట్టి జగ్గునాయుడు, సర్పంచ్ వెంకటరావు, నాయకులు సింహాచలం, శ్రీరాములు పాల్గొన్నారు.



వై.రామవరం సచివాలయం వద్ద పోటీలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు



మోతుగూడెం క్రీడాపోటీలు ప్రారంభిస్తున్న సర్పంచ్ ఆకేటి సీత



రంపచోడవరం: క్రీడాకారులకు క్రికెట్ బ్యాట్లు అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీలు



దేవీపట్నం: పోటీలు ప్రారంభిస్తున్న ఎంపీపీ మురళీ



కూనవరంలో క్రీడాకారులకు కిట్లు అందజేస్తున్న దృశ్యం



మారేడుమిల్లి: పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ లలిత కుమారి, జెడ్పీటీసీ బాలాజీ బాబు



వీఆర్‌పురం: రేఖపల్లిలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం



అనంతగిరి: కొత్తవలసలోని పోటీలను ప్రారంభించిన ఎంపీపీ శెట్టి నీలవేణి



ముంచంగిపుట్టులో క్రీడా సామగ్రి పంపిణీ చేస్తున్న ఎంపీపీ సీతమ్మ, అధికారులు

వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షుల ఎంపిక

చింతూరు: వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల మండల అధ్యక్షుల ఎంపిక కార్యక్రమం మంగళవారం స్థానిక సర్పంచ్ కారం కన్నారావు స్వగృహం వద్ద జరిగింది. ఈ సందర్భంగా ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా ప్రస్తుతం ఎంపికైన పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తిరిగి పార్టీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలన్నారు.

పార్టీకి, ప్రజలకు వారధిలా ఉంటూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీలు యడమ అర్జున్, మేడేపల్లి సుధాకర్, పీఏసీఎస్ చైర్మన్ విజయ్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ అక్బర్‌అలీ, పార్టీ మండల కన్వీనర్ రామలింగారెడ్డి, కోట్ల కృష్ణ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాలకు అధ్యక్షులుగా ఎంపికైన నాయకులు

అనుబంధ విభాగాల మండలాధ్యక్షులు వీరే: పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా ఏజీకొడేరు సర్పంచ్ అగరం సుబ్బలక్ష్మి, యూత్ అధ్యక్షుడిగా మడివి రాజు, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా పీసం పొదయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎండీ జిక్రియా, బీసీ సెల్ అధ్యక్షుడిగా రెడ్డి త్రిమూర్తులు, బూత్ లెవల్ అధ్యక్షుడిగా మడివి ప్రవీణ్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. వీరిని పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

సేంద్రియ వ్యవసాయం పండగే

చోడవరం రూరల్: యువత వ్యవసాయాన్ని వృత్తిగా స్వీకరించి, సేంద్రియ పద్ధతిలో సాగు చేసినట్లయితే భవిష్యత్‌లో లాభాల పంట పండించవచ్చని ప్రముఖ వ్యాపారవేత్త, ప్రయోగాత్మక వ్యవసాయదారు పూసర్ల రామారావు అన్నారు. స్థానిక ఉషోదయా విద్యా సంస్థల చైర్మన్ జె.రమణాజీ ఆధ్వర్యంలో మంగళవారం బిట్2కె23 కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ సేంద్రియ విధానంలో వినూత్న పంటలను పండించిన రోజున వ్యవసాయం పండగ అవుతుందన్నారు. వ్యాపారవేత్త పీఎస్‌కే గుప్త మాట్లాడుతూ వ్యాపారం మంచిగా సాగాలంటే ఓర్పు, సౌమ్యత, వస్తు నాణ్యతలను పాటించాలన్నారు. యువ వ్యాపారి ఉప్పల హర్ష, మాడుగుల మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, కార్యక్రమ కోఆర్డినేటర్ పి.దొరబాబు, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎన్ నాయుడు, డీన్ వెంకటవాసు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దత్త జయంతి

రాజవొమ్మంగి: స్థానిక దత్తాత్రేయ షిర్డీసాయి బాబా మందిరంలో మంగళవారం దత్త జయంతి ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇక్కడ దత్తాత్రేయుని విగ్రహానికి పురోహితులు భయ్యా భానుమూర్తి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి విశేషంగా భక్తులు తరలిరాగా ఆలయ ప్రాంగణంలో భారీ అన్నదానం ఏర్పాటు చేశారు.



అన్నదానంలో భక్తులు